క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆంగ్లం, గణితం సబ్జెక్టులను తాత్కాలిక పద్ధతిపై బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జావిద్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ, బీఈడీ కలిగిన అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోధనలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆరోగ్యమిత్రలకు ఉత్తమ అవార్డు

బోథ్: బోథ్ గ్రామానికి చెందిన ఆరోగ్యమిత్ర గంగామణి ఎమ్మెల్యే బాపురావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. బుధవారం జరిగిన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. అలాగే బోథ్‌కు చెందిన ఆరోగ్యమిత్ర కొటిక శ్రీనివాస్ నిర్మల్ జిల్లాలో ఉత్తమ అవార్డును మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

'గంగోత్రి' కుటుంబానికి అండగా ఉంటాం


సరుకులు అందజేస్తున్న మానవతావాదులు

సాక్షి ఎఫెక్ట్..

బోథ్: ఒక్క కథనం.. ప్రతిఒక్కరిని కదిలించింది. గంగోత్రి కుటుంబానికి అండగా కదులుతున్నారు మానవతా వాదులు. బోథ్ మండలంలోని గుర్రాల తండా గ్రామంలోని మల్హారిసింగ్ కుటుంబ దీనగాథను సాక్షిలో ఈనెల 3న 'ఇంటికి పెద్దదిక్కు.. ఆ చిన్నారి' శీర్షికన ప్రచురితమైంది. బుధవారం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజేందర్, కౌన్సిలర్ పద్మలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం అందించే స్పాన్సర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా రూ. 4వేలు అందిస్తామని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ, ఆల్ సోషల్ సర్వీసెస్ జాయింట్ కమిటీ అధ్యక్షుడు బ్రహ్మరౌతు గణేష్ వర్మ, జాయింట్ సెక్రటరీ నవీన్‌రెడ్డి, హేమంత్ శ్రీనివాస్, గోమాత సేవ సంఘం సభ్యులు నిత్యావసర సరుకులు అందజేశారు.

కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి

ఆదిలాబాద్: బీజేపీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు నల్ల రత్నాకర్ రెడ్డి, బోరంచు గంగా రెడ్డిలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం వారిని సన్మానించారు. సాధారణ కార్యకర్త గొప్ప నాయకుడిగా ఎదిగే అవకాశం బీజేపీలో ఉందన్నారు. అంకథ్ రమేశ్, బీమ్సేన్ రెడ్డి వేద వ్యాస్, చిలుకూరి జ్యోతి రెడ్డి, ముకుంద్, రవిరెడ్డి రాకేశ్, నగేశ్, అజయ్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు అన్యాయం'

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ వైఖరితో ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునిల్ చౌహాన్, వలభోజు గోపికృష్ణలు అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్‌చౌక్ శిశు మందిర్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. గత తొమ్మిదేళ్లుగా ఉపాధ్యాయులకు బదిలీ, పదోన్నతులు లేక అన్యాయానికి గురవుతున్నారన్నారు. కోర్టు పేరుతో సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే బదిలీ, పదోన్నతులను చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, దత్తాత్రి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు


ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, రిమ్స్ డైరెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రిమ్స్ కళాశాల ఆవరణలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మెడికోలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. వీటిని కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించి మెడికోలను అభినందించారు. ఉత్తమ రంగవల్లులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం రిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మరింత నాణ్యమైన వైద్యసేవలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, ఆర్డీవో రమేశ్ రాథోడ్, రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, రిమ్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు విద్యవిల్సన్, సరోజ, ఏడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

'ప్రగతి'తో పల్లె మురిసింది


ముస్తాబైన దేవుల్‌నాయక్‌తండా పల్లెప్రకృతి వనం

- పల్లెల్లో పచ్చదనం.. ఆహ్లాదకరం
- తెలంగాణ వచ్చాక అభివృద్ధి మెరుగు

బోథ్: 'దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు' పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. తెలంగాణ ఏర్పడక ముందు పల్లెలు సమస్యలతో కొట్టుమిట్టాడేవి. చాలా చోట్ల డంపింగ్ యార్డులు ఉండేవి కావు. దీంతో చెత్త ఎక్కడికక్కడ రోడ్లపైనే పరిస్థితి ఉండేది. పచ్చదనం కనిపించేది కాదు. తెలంగాణ ఏర్పడిన తరువాత 500ల జనాభా గల చిన్న తండాలు, గూడెలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'పల్లె ప్రగతి' కార్యక్రమాన్ని రూపొందించింది.

స్వపరిపాలన దిశగా పల్లెలు..

పల్లెలు స్వపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నాయి. తెలంగాణ సర్కారు ప్రవేశపెట్టిన పల్లెప్రగతితో గ్రామాల్లో పల్లెల్లో పలు సమస్యలు తీరుతున్నాయి. పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరుస్తోంది. చెత్త సేకరించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు నేరుగా చెత్తను తరలిస్తున్నారు. బోథ్ మండలంలో 33 గ్రామ పంచాయతీలున్నాయి. 71 గ్రామాలు ఉన్నాయి. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. పల్లెల్లో చాలా వరకు పరిశుభ్రత కనిపిస్తోంది. మరోవైపు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడుతున్నారు. రోడ్లు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, విలేజ్ పార్కులు నిర్మాణం చేపట్టారు.

నేడు పల్లెప్రగతి దినోత్సవం..

తెలంగాణ ఏర్పడిన తరువాత పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్ని గ్రామపంచాయతీల్లో పల్లెప్రగతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో పల్లెప్రగతి ప్రగతి నివేదికను గ్రామస్తులకు చదివి వినిపించనున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనాలు, పల్లెప్రకృతి వనాలను ముస్తాబు చేశారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి



గ్రామాల్లో పరిశుభ్రత, చెత్త సేకరణ, పంచాయతీల్లో హరితహారం, క్రీడాప్రాంగణాల నిర్వహణతో పాటు అనేక కార్యక్రమాలను చేపట్టాం. ప్రజల సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమైంది. రానున్న రోజుల్లో హరితహారంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేస్తున్నాం.

జీవన్ రెడ్డి, ఎంపీవో, బోథ్

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య


అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈవో

ఇంద్రవెల్లి: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి నారాయణ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో దుబ్బాగూడ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్పంచ్ పంద్రం లక్ష్మణ్, ఎస్ఆర్‌సీలు తుంరం లక్ష్మణ్, పెందోర్ ఆర్జున్, ఉపాధ్యాయులు దేవ్‌రావ్, లక్ష్మణ్, గంగారం పాల్గొన్నారు.

పిల్లలను సర్కారు బడిలోనే చదివించాలి

నార్నూర్: పిల్లలను సర్కారు బడిలోనే చదివించాలని ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విజయ్‌నగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంగీత, ఐఈఆర్‌పీ సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండలంలోని వివిధ గ్రామాల్లోని గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పురాతన శివాలయంలో బుధవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణ, సర్పంచ్ జాదవ్ సునీత జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ భవనం ప్రారంభం

- ప్రొటోకాల్ పాటించలేదని ఎంపీపీ, జెడ్పీటీసీ ఆందోళన


ఆందోళన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సిరికొండ: మండల కేంద్రంలో నిర్మించిన కస్తూరిబా పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కస్తూరిబా పాఠశాలలో ఇంటర్ తరగతులు కూడా ప్రారంభించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, తహసీల్దార్ ఎస్తేర్ వర్ణ, ఎంపీడీవో సురేశ్, సర్పంచ్ ఓరగంటి నర్మాదా, ఎంఈవో ఉదయ్ కుమార్, బాలాజీ, చిన్న రాజన్న, అధికారులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదని ఆగ్రహం..

కస్తూరిబా పాఠశాల ప్రారంభోత్సవంలో ప్రొటోకాల్ పాటించలేదని ఎంపీపీ పెందూర్ అమృత్, జెడ్పీటీసీ కుంరం చంద్రకళ ఆందోళన చేపట్టారు. ప్రొటోకాల్ పాటించకుండా అధికారులు, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. కాంట్రాక్టర్ భవనంను ఎలాంటి నాణ్యత లేకుండా నిర్మించాడని, మెట్లు మొదటి రోజే కూలిపోతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో పాల్గొనకుండా వెనుదిరిగి పోయారు.

విద్యార్థులకు అవగాహన

బోథ్: మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సంక్షేమ పాఠశాలలో బుధవారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బోథ్ సీఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆడపిల్లలు అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దన్నారు. ప్రిన్సిపాల్ సువర్ణ లత, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జగదాంబ జిన్నింగ్ ఫ్యాక్టరీ జాతీయ రహదారి 44 నుంచి బుద్ధికొండ శబరిమాత ఆశ్రమం వరకు నిర్మించే లోయర్ బ్రిడ్జికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నారాయణ్ రెడ్డి, జహీర్, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు పల్లెప్రగతి గ్రామసభ

ఇచ్చోడ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఇచ్చోడ మేజర్ పంచాయతీ కార్యాలయంలో పల్లెప్రగతి గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు జాతీయ పతకావిష్కరణ అనంతరం గ్రామసభ ఉంటుందన్నారు. గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ కాలనీలో గల పురాతన జమ్మి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రంగినేని మనీషా, పవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఆసుపత్రిలో అత్యుత్తమ సేవలను అందిస్తూ.. ఉట్నూర్ సీహెచ్‌సీ ఉత్తమ అవార్డు సాధించిన సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉపేందర్, డాక్టర్ మహేందర్‌లను సన్మానించారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞశీల్, స్వామి, జుబేర్‌ఖాన్, ముజీబ్, జాడి వెంకటేశ్, అబ్రార్ పాల్గొన్నారు.

వర్షాలు పడ్డాకే విత్తనాలు విత్తుకోవాలి

నేరడిగొండ: మంచి వర్షాలు పడ్డాకే రైతులు విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయాధికారి బిర్రు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 50 నుంచి 60 మిమీల వర్షపాతం నమోదయ్యాకే విత్తనాలు వేసుకోవాలని సూచించారు. తొందరపడి విత్తనాలు విత్తుకుంటే నష్టపోయే అవకాశం ఉందన్నారు.

పరామర్శ

ఆదిలాబాద్‌టౌన్: ఎస్‌బీఐలో క్యాష్ అసోసియేట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కందుల ధర్మేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని కుమ్మరవాడలో గల ఆయన నివాసంలో పెద్దకర్మ నిర్వహించగా, ఆదిలాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు.

సన్మాన సభకు సర్పంచ్‌కు ఆహ్వానం

ఇంద్రవెల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న సన్మాన సభకు ఆహ్వానం అందినట్లు ఏమాయికుంట సర్పంచ్ జాదవ్ లఖన్ బుధవారం తెలిపారు. ఇటీవల పల్లెప్రగతి కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు వచ్చిందన్నారు. అందులో భాగంగానే ఆహ్వానం రావడం సంతోషంగా ఉందన్నారు.

పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి

సిరికొండ: మండలంలోని వాయిపేట్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శి దుర్గయ్యను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందచేశారు. మూడు సంవత్సరాల నుంచి సక్రమంగా విధులు హాజరు కావడం లేదని, నిధుల విషయం ఎవరికీ సమాచారం ఇవ్వడం లేదన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఇచ్చోడ: ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైద్యుడు ప్రవీణ్ అన్నారు. బుధవారం మండలంలోని ముఖరా(కె) గ్రామంలోని పాఠశాల ఆవరణలో సరోజినీ హాస్పిటల్ ఇచ్చోడ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు

పాఠశాలలను బలోపేతం చేస్తాం

గుడిహత్నూర్: ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.44.50 లక్షలతో నిర్మించనున్న బాలుర, బాలికల మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునీతా రమేశ్, హెచ్‌ఎం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కరాడ్ బ్రహ్మానంద్, నాయకులు రమేశ్, కేంద్రే మాధవ్, రావణ్ ముండే, జలంధర్, బాలాజీ సోంటక్కే పాల్గొన్నారు.

డిజిటల్ బోధన చేయాలి

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో డిజిటల్ బోధన చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్దేశ పూర్వకంగానే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్సీ టీచర్లు, సీఆర్టీలను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం డీడీ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు బాపురావు, ప్రధాన కార్యదర్శి గోపి, రాజేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో కలపాలి

బోథ్: గోపాలమిత్రలను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని గోపాలమిత్రలు బుధవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను సిరిసిల్లలో కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్, ఆదిలాబాద్ గౌరవ అధ్యక్షుడు రాంరెడ్డి, చిన్నోజి, నర్సింగ్, గోకుల్, జాదవ్ మోహన్ యాదవ్, జంగు, తదితరులు పాల్గొన్నారు.

'సామాన్యుల నడ్డివిరుస్తున్న బీజేపీ'


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామన్న

బేల: బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న మండిపడ్డారు. బుధవారం మండలంలోని ఖార గ్రామంలో బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు భారీగా పెంచడంతో పాటు నిత్యావసర ధరలు ఆకాశానికి అంటుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, తాక్రే గంభీర్, సతీశ్ పవార్, ప్రమోద్‌రెడ్డి, బాలచందర్, చరణ్‌దాస్, సునీల్, అరుణ్ పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ప్రేమేందర్

కైలాస్‌నగర్: బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణాభివృద్ధిలో భాగంగా గాంధీనగర్ కాలనీలో రూ. 42 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. వార్డు కౌన్సిలర్ మడావి మంగళ, కాలనీవాసులతో కలిసి పనులు ప్రారంభించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మహనీయుల విగ్రహాలతో పాటు చౌక్‌లను అభివృద్ధి చేస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదన్నారు. రాజకీయ పబ్బం గడపుకునేందుకే తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో వినాయక చౌక్, తెలంగాణ చౌక్, కుమురం భీం చౌక్‌లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి సతీశ్, పందిరి భూమన్న, కోవా రవి, నల్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కైలాస్‌నగర్: బేల మండలంలోని ఏటి గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి కోరారు. బుధవారం గ్రామస్తులతో కలిసి జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఏటి గ్రామంలో 132 రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలు ఉన్నాయన్నారు. స్థానికంగా రేషన్ దుకాణం లేకపోవడంతో బాది గ్రామానికి వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోయారు. సానుకూలంగా స్పందించిన డీఎస్‌వో ఈనెల నుంచి గ్రామంలోనే సరుకులు అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

జీపుజాత విజయవంతం చేయండి


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

తాంసి: అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో జూన్ 16న ఆర్‌అండ్‌బీ మైదానంలో చేపట్టే జీపుజాత సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ కోరారు. తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో వాల్ పోస్టర్‌ను అంగన్‌వాడీలతో కలిసి విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, భోజ్జ ఆశన్న, అంగన్‌వాడీ టీచర్లు సరిత, భగీర్థ, విజయ, ప్రేమల పాల్గొన్నారు.

తలమడుగు: ఆదిలాబాద్‌లో అంగన్‌వాడీ హెల్పర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 16న నిర్వహించే జీపుజాత సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జీపుజాత పోస్టర్ ఆవిష్కరించారు. పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోజ్జ ఆశన్న, వెంకటమ్మ, లింగాల చిన్నన్న, స్వామి, కళావతి, మంజుల, రమణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

'కాంట్రాక్టర్లకు ఏటీఎంలా కోర్టా- చనాఖా'


కరపత్రాలు పంపిణీ చేస్తున్న సాజిద్ ఖాన్

జైనథ్: కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కోర్టా- చనాఖా బ్యారేజీని ఏటీఎంలా వాడుతున్నారని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం మండలంలోని కోర్టా గ్రామంలో గడప గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. పెన్‌గంగ నదిపై నిర్మిస్తున్న కోర్టా- చనాఖా బ్యారేజీ పనులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రూ. 360 కోట్లతో ప్రారంభించిన పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రతీ ఏటా అంచనాలు పెంచడంతో ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుందన్నారు. ప్రస్తుతం రూ. 1200 కోట్లకు అంచనాలు పెంచినప్పటికీ, ఎకరాకి కూడా నీరందించలేని పరిస్థితి ఉందన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్, కాంగ్రెస్ హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు సంజీవ్ రెడ్డి, మునిగెల విఠల్, సంతోశ్, నగేశ్, అశోక్, సాదిక్, ముర్తుజా, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

తాంసి: కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్ అన్నారు. భీంపూర్ మండలంలోని కరంజి (టి) గ్రామంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే పనులు, పథకాలను తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, అశోక్, చిన్న గంగారెడ్డి, నరేశ్ యాదవ్, సుదర్శన్, కాంతారావు పాల్గొన్నారు.

వ్యవసాయ పనులు షురూ


జల్దాలో పత్తి విత్తనాలు విత్తుకుంటున్న రైతులు

ఇచ్చోడ: తొలకరి రాక ముందే మండలంలో వానాకాలం సాగు జోరందుకుంది. ప్రతీ ఏటా జూన్ 7 నుంచి 10 వరకు తొలకరి వర్షాలు కురుసేవి. జల్దా, జామిడి, అడేగామ(కె), అడేగామ(బి), తలమద్రి, నవేగావ్, చించోలి, ముఖరా(కె), ముఖరా(బి), నర్సాపూర్, సాథ్‌నంబర్, దేవుల్‌నాయక్ తండా, కోకస్‌మాన్నూర్ గ్రామాల్లో రైతులు పత్తి విత్తనలు విత్తుకుంటున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాతే పత్తి విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయాధికారి జాదవ్ కైలాస్ రైతులకు సూచించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఇంద్రవెల్లి: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పల్లెపల్లెకూ రేఖాక్క కార్యక్రమంలో భాగంగా బుధవారం దోడందా, గట్టెపల్లి, చిలటిగూడ, లాల్‌టెకిడి గ్రామాల్లో పర్యటించారు. ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. మారుముల గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, ఇంటింటికీ తాగునీరు వసతి కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, ఏఎంసీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, మహ్మద్ అంజద్, సర్పంచ్‌లు కుమ్ర మోహన్‌రావ్, తుమ్రం నాగోరావ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

జైనథ్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆంగ్లం, గణితం సబ్జెక్టులను తాత్కాలిక పద్ధతిపై బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జావిద్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ, బీఈడీ కలిగిన అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బోధనలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఆరోగ్యమిత్రలకు ఉత్తమ అవార్డు

బోథ్: బోథ్ గ్రామానికి చెందిన ఆరోగ్యమిత్ర గంగామణి ఎమ్మెల్యే బాపురావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. బుధవారం జరిగిన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ అవార్డును అందజేశారు. అలాగే బోథ్‌కు చెందిన ఆరోగ్యమిత్ర కొటిక శ్రీనివాస్ నిర్మల్ జిల్లాలో ఉత్తమ అవార్డును మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.

'గంగోత్రి' కుటుంబానికి అండగా ఉంటాం


సరుకులు అందజేస్తున్న మానవతావాదులు

సాక్షి ఎఫెక్ట్..

బోథ్: ఒక్క కథనం.. ప్రతిఒక్కరిని కదిలించింది. గంగోత్రి కుటుంబానికి అండగా కదులుతున్నారు మానవతా వాదులు. బోథ్ మండలంలోని గుర్రాల తండా గ్రామంలోని మల్హారిసింగ్ కుటుంబ దీనగాథను సాక్షిలో ఈనెల 3న 'ఇంటికి పెద్దదిక్కు.. ఆ చిన్నారి' శీర్షికన ప్రచురితమైంది. బుధవారం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజేందర్, కౌన్సిలర్ పద్మలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వం అందించే స్పాన్సర్‌షిప్ ప్రోగ్రాం ద్వారా రూ. 4వేలు అందిస్తామని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ, ఆల్ సోషల్ సర్వీసెస్ జాయింట్ కమిటీ అధ్యక్షుడు బ్రహ్మారౌతు గణేష్ వర్మ, జాయింట్ సెక్రటరీ నవీన్‌రెడ్డి, హేమంత్ శ్రీనివాస్, గోమాత సేవ సంఘం సభ్యులు నిత్యావసర సరుకులు అందజేశారు.

కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి

ఆదిలాబాద్: బీజేపీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు నల్ల రత్నాకర్ రెడ్డి, బోరంచు గంగా రెడ్డిలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో బుధవారం వారిని సన్మానించారు. సాధారణ కార్యకర్త గొప్ప నాయకుడిగా ఎదిగే అవకాశం బీజేపీలో ఉందన్నారు. అంకథ్ రమేశ్, బీమ్సేన్ రెడ్డి వేద వ్యాస్, చిలుకూరి జ్యోతి రెడ్డి, ముకుంద్, రవిరెడ్డి రాకేశ్, నగేశ్, అజయ్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు అన్యాయం'

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ వైఖరితో ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ చౌహాన్, వలభోజు గోపికృష్ణలు అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని వినాయక్‌చౌక్ శిశు మందిర్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. గత తొమ్మిదేళ్లుగా ఉపాధ్యాయులకు బదిలీ, పదోన్నతులు లేక అన్యాయానికి గురవుతున్నారన్నారు. కోర్టు పేరుతో సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే బదిలీ, పదోన్నతులను చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, దత్తాత్రి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగవల్లులు


ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్, రిమ్స్ డైరెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రిమ్స్ కళాశాల ఆవరణలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మెడికోలు పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. వీటిని కలెక్టర్ రాహుల్‌రాజ్ పరిశీలించి మెడికోలను అభినందించారు. ఉత్తమ రంగవల్లులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం రిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మరింత నాణ్యమైన వైద్యసేవలు అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, ఆర్డీవో రమేశ్ రాథోడ్, రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, రిమ్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు విద్యవిల్సన్, సరోజ, ఏడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

'ప్రగతి'తో పల్లె మురిసింది


ముస్తాబైన దేవుల్‌నాయక్‌తండా పల్లెప్రకృతి వనం

- పల్లెల్లో పచ్చదనం.. ఆహ్లాదకరం
- తెలంగాణ వచ్చాక అభివృద్ధి మెరుగు

బోథ్: 'దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు' పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. తెలంగాణ ఏర్పడక ముందు పల్లెలు సమస్యలతో కొట్టుమిట్టాడేవి. చాలా చోట్ల డంపింగ్ యార్డులు ఉండేవి కావు. దీంతో చెత్త ఎక్కడికక్కడ రోడ్లపైనే పరిస్థితి ఉండేది. పచ్చదనం కనిపించేది కాదు. తెలంగాణ ఏర్పడిన తరువాత 500ల జనాభా గల చిన్న తండాలు, గూడెలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'పల్లె ప్రగతి' కార్యక్రమాన్ని రూపొందించింది.

స్వపరిపాలన దిశగా పల్లెలు..

పల్లెలు స్వపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నాయి. తెలంగాణ సర్కారు ప్రవేశపెట్టిన పల్లెప్రగతితో గ్రామాల్లో పల్లెల్లో పలు సమస్యలు తీరుతున్నాయి. పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరుస్తోంది. చెత్త సేకరించి ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు నేరుగా చెత్తను తరలిస్తున్నారు. బోథ్ మండలంలో 33 గ్రామ పంచాయతీలున్నాయి. 71 గ్రామాలు ఉన్నాయి. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. పల్లెల్లో చాలా వరకు పరిశుభ్రత కనిపిస్తోంది. మరోవైపు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను కాపాడుతున్నారు. రోడ్లు, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, విలేజ్ పార్కులు నిర్మాణం చేపట్టారు.

నేడు పల్లెప్రగతి దినోత్సవం..

తెలంగాణ ఏర్పడిన తరువాత పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్ని గ్రామపంచాయతీల్లో పల్లెప్రగతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో పల్లెప్రగతి ప్రగతి నివేదికను గ్రామస్తులకు చదివి వినిపించనున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనాలు, పల్లెప్రకృతి వనాలను ముస్తాబు చేశారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి



గ్రామాల్లో పరిశుభ్రత, చెత్త సేకరణ, పంచాయతీల్లో హరితహారం, క్రీడాప్రాంగణాల నిర్వహణతో పాటు అనేక కార్యక్రమాలను చేపట్టాం. ప్రజల సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమైంది. రానున్న రోజుల్లో హరితహారంలో భాగంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికలు చేస్తున్నాం.

జీవన్ రెడ్డి, ఎంపీవో, బోథ్

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య


అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంఈవో

ఇంద్రవెల్లి: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి నారాయణ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో దుబ్బాగూడ చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్పంచ్ పంద్రం లక్ష్మణ్, ఎస్‌ఆర్‌సీలు తుంరం లక్ష్మణ్, పెందోర్ ఆర్జున్, ఉపాధ్యాయులు దేవ్‌రావ్, లక్ష్మణ్, గంగారం పాల్గొన్నారు.

పిల్లలను సర్కారు బడిలోనే చదివించాలి

నార్నూర్: పిల్లలను సర్కారు బడిలోనే చదివించాలని ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విజయ్‌నగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సంగీత, ఐఈఆర్‌పీ సుధాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండలంలోని వివిధ గ్రామాల్లోని గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పురాతన శివాలయంలో బుధవారం అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణ, సర్పంచ్ జాదవ్ సునీత జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ భవనం ప్రారంభం

- ప్రొటోకాల్ పాటించలేదని ఎంపీపీ, జెడ్పీటీసీ ఆందోళన


ఆందోళన చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

సిరికొండ: మండల కేంద్రంలో నిర్మించిన కస్తూరిబా పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కస్తూరిబా పాఠశాలలో ఇంటర్ తరగతులు కూడా ప్రారంభించిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, తహసీల్దార్ ఎస్తేర్ వర్ణ, ఎంపీడీవో సురేశ్, సర్పంచ్ ఓరగంటి సర్మాదా, ఎంఈవో ఉదయ్ కుమార్, బాలాజీ, చిన్న రాజన్న, అధికారులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించలేదని ఆగ్రహం..

కస్తూరిబా పాఠశాల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ పాటించలేదని ఎంపీపీ పెందూర్ అమృత్, జెడ్పీటీసీ కుంరం చంద్రకళ ఆందోళన చేపట్టారు. ప్రొటోకాల్ పాటించకుండా అధికారులు, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. కాంట్రాక్టర్ భవనంను ఎలాంటి నాణ్యత లేకుండా నిర్మించాడని, మెట్లు మొదటి రోజే కూలిపోతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో పాల్గొనకుండా వెనుదిరిగి పోయారు.

విద్యార్థులకు అవగాహన

బోథ్: మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల సంక్షేమ పాఠశాలలో బుధవారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బోథ్ సీఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆడపిల్లలు అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దన్నారు. ప్రిన్సిపాల్ సువర్ణ లత, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, షీటీం సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానని నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జగదాంబ జిన్నింగ్ ఫ్యాక్టరీ జాతీయ రహదారి 44 నుంచి బుద్ధికొండ శబరిమాత ఆశ్రమం వరకు నిర్మించే లోయర్ బ్రిడ్జికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నారాయణ్ రెడ్డి, జహీర్, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని తొలగించాలి

సిరికొండ: మండలంలోని వాయిపేట్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శి దుర్గయ్యను తొలగించాలని గ్రామస్తులు డి మాండ్ చేశారు. బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందచేశారు. మూడు సంవత్సరాల నుంచి స క్రమంగా విధులు హాజరు కావడం లేదని, నిధుల విషయం ఎవరికీ సమాచారం ఇవ్వడం లేదన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

ఇచ్చోడ: ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైద్యుడు ప్రవీణ్ అన్నారు. బుధవారం మండలంలోని ముఖరా(కె) గ్రామంలోని పాఠశాల ఆవరణలో సరోజినీ హాస్పిటల్ ఇచ్చోడ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడ్గే మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు

పాఠశాలలను బలోపేతం చేస్తాం

గుడిహత్నూర్: ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.44.50 లక్షలతో నిర్మించనున్న బాలుర, బాలికల మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ సునీతా రమేశ్, హెచ్‌ఎం శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరాడ్ బ్రహ్మానంద్, నాయకులు రమేశ్, కేంద్రే మాధవ్, రావణ్ ముండే, జలంధర్, బాలాజీ సోంటక్కే పాల్గొన్నారు.

డిజిటల్ బోధన చేయాలి

ఉట్నూర్‌రూరల్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో డిజిటల్ బోధన చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్దేశ పూర్వకంగానే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్సీ టీచర్లు, సీఆర్టీలను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం డీడీ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు బాపురావు, ప్రధాన కార్యదర్శి గోపి, రాజేశ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో కలపాలి

బోథ్: గోపాలమిత్రలను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలని గోపాలమిత్రలు బుధవారం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను సిరిసిల్లలో కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవీందర్, ఆదిలాబాద్ గౌరవ అధ్యక్షుడు రాంరెడ్డి, చిన్నోజి, నర్సింగ్, గోకుల్, జాదవ్ మోహన్ యాదవ్, జంగు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు పల్లెప్రగతి గ్రామసభ

ఇచ్చోడ: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఇచ్చోడ మేజర్ పంచాయతీ కార్యాలయంలో పల్లెప్రగతి గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్ తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు జాతీయ పతకావిష్కరణ అనంతరం గ్రామసభ ఉంటుందన్నారు. గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ కాలనీలో గల పురాతన జమ్మి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రంగినేని మనీషా, పవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఆసుపత్రిలో అత్యుత్తమ సేవలను అందిస్తూ.. ఉట్నూర్ సీహెచ్‌సీ ఉత్తమ అవార్డు సాధించిన సందర్భంగా మండల బీఆర్‌ఎస్ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉపేందర్, డాక్టర్ మహేందర్‌లను సన్మానించారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞశీల్, స్వామి, జుబేర్‌ఖాన్, ముజీబ్, జాడి వెంకటేశ్, అబ్రార్ పాల్గొన్నారు.

వర్షాలు పడ్డాకే విత్తనాలు విత్తుకోవాలి

నేరడిగొండ: మంచి వర్షాలు పడ్డాకే రైతులు విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయాధికారి బిద్రు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 50 నుంచి 60 మిమీల వర్షపాతం నమోదయ్యాకే విత్తనాలు వేసుకోవాలని సూచించారు. తొందరపడి విత్తనాలు విత్తుకుంటే నష్టపోయే అవకాశం ఉందన్నారు.


పరామర్శ

ఆదిలాబాద్‌టౌన్: ఎస్‌బీఐలో క్యాష్ అసోసియేట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కందుల ధర్మేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని కుమ్మరవాడలో గల ఆయన నివాసంలో పెద్దకర్మ నిర్వహించగా, ఆదిలాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరై కుటుంబసభ్యులను పరామర్శించారు.

సన్మాన సభకు సర్పంచ్‌కు ఆహ్వానం

ఇంద్రవెల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న సన్మాన సభకు ఆహ్వానం అందినట్లు ఏమాయికుంట సర్పంచ్ జాదవ్ లఖన్ బుధవారం తెలిపారు. ఇటీవల పల్లెప్రగతి కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు వచ్చిందన్నారు. అందులో భాగంగానే ఆహ్వానం రావడం సంతోషంగా ఉందన్నారు.

'సామాన్యుల నడ్డివిరుస్తున్న బీజేపీ'


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రామన్న

బేల: బీజేపీ ప్రభుత్వం నిత్యావసర ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న మండిపడ్డారు. బుధవారం మండలంలోని ఖార గ్రామంలో బీఆర్‌ఎస్‌లో పలువురు చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు భారీగా పెంచడంతో పాటు నిత్యావసర ధరలు ఆకాశానికి అంటుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, తాక్రే గంభీర్, సతీశ్ పవార్, ప్రమోద్‌రెడ్డి, బాలచందర్, చరణ్‌దాస్, సునీల్, అరుణ్ పాల్గొన్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్


అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ప్రేమేందర్

కైలాస్‌నగర్: బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణాభివృద్ధిలో భాగంగా గాంధీనగర్ కాలనీలో రూ. 42 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. వార్డు కౌన్సిలర్ మడావి మంగళ, కాలనీవాసులతో కలిసి పనులు ప్రారంభించారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మహనీయుల విగ్రహాలతో పాటు చౌక్‌లను అభివృద్ధి చేస్తుంటే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోవడం లేదన్నారు. రాజకీయ పబ్బం గడుపుకునేందుకే తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో వినాయక చౌక్, తెలంగాణ చౌక్, కుమురం భీం చౌక్‌లను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి సతీశ్, పందిరి భూమన్న, కోవా రవి, నల్ల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కైలాస్‌నగర్: బేల మండలంలోని ఏటి గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి కోరారు. బుధవారం గ్రామస్తులతో కలిసి జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ఏటి గ్రామంలో 132 రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలు ఉన్నాయన్నారు. స్థానికంగా రేషన్ దుకాణం లేకపోవడంతో బాది గ్రామానికి వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోయారు. సానుకూలంగా స్పందించిన డీఎస్‌వో ఈనెల నుంచి గ్రామంలోనే సరుకులు అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

జీపుజాత విజయవంతం చేయండి


పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

తాంసి: అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో జూన్ 16న ఆర్‌అండ్‌బీ మైదానంలో చేపట్టే జీపుజాత సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ కోరారు. తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో వాల్ పోస్టర్‌ను అంగన్‌వాడీలతో కలిసి విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్, భోజ్జ ఆశన్న, అంగన్‌వాడీ టీచర్లు సరిత, భగీర్త, విజయ, ప్రేమల పాల్గొన్నారు.

తలమడుగు: ఆదిలాబాద్‌లో అంగన్‌వాడీ హెల్పర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 16న నిర్వహించే జీపుజాత సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జీపుజాత పోస్టర్ ఆవిష్కరించారు. పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భోజ్జ ఆశన్న, వెంకటమ్మ, లింగాల చిన్నన్న, స్వామి, కళావతి, మంజుల, రమణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

'కాంట్రాక్టర్లకు ఏటీఎంలా కోర్టా- చనాఖా'


కరపత్రాలు పంపిణీ చేస్తున్న సాజిద్ ఖాన్

జైనథ్: కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు కోర్టా- చనాఖా బ్యారేజీని ఏటీఎంలా వాడుతున్నారని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం మండలంలోని కోర్టా గ్రామంలో గడప గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. పెన్‌గంగ నదిపై నిర్మిస్తున్న కోర్టా- చనాఖా బ్యారేజీ పనులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. రూ. 360 కోట్లతో ప్రారంభించిన పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రతీ ఏటా అంచనాలు పెంచడంతో ప్రభుత్వ ఖజానాపై భారం పడుతుందన్నారు. ప్రస్తుతం రూ. 1200 కోట్లకు అంచనాలు పెంచినప్పటికీ, ఎకరాకి కూడా నీరందించలేని పరిస్థితి ఉందన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్, కాంగ్రెస్ హామీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు సంజీవ్ రెడ్డి, మునిగెల విఠల్, సంతోశ్, నగేశ్, అశోక్, సాదిక్, ముర్తుజా, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

తాంసి: కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు వన్నెల అశోక్ అన్నారు. భీంపూర్ మండలంలోని కరంజి (టి) గ్రామంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ కాంగ్రెస్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే పనులు, పథకాలను తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, అశోక్, చిన్న గంగారెడ్డి, నరేశ్ యాదవ్, సుదర్శన్, కాంతారావు పాల్గొన్నారు.

వ్యవసాయ పనులు షురూ


జల్దాలో పత్తి విత్తనాలు విత్తుకుంటున్న రైతులు

ఇచ్చోడ: తొలకరి రాక ముందే మండలంలో వానాకాలం సాగు జోరందుకుంది. ప్రతీ ఏటా జూన్ 7 నుంచి 10 వరకు తొలకరి వర్షాలు కురుసేవి. జల్దా, జామిడి, అడేగామ(కె), అడేగామ(బి), తలమద్రి, నవేగావ్, చించోలి, ముఖరా(కె), ముఖరా(బి), నర్సాపూర్, సాథ్‌నంబర్, దేవుల్‌నాయక్ తండా, కోకస్మాన్నూర్ గ్రామాల్లో రైతులు పత్తి విత్తనలు విత్తుకుంటున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసిన తర్వాతే పత్తి విత్తనాలు విత్తుకోవాలని మండల వ్యవసాయాధికారి జాదవ్ కైలాస్ రైతులకు సూచించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఇంద్రవెల్లి: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పల్లెపల్లెకూ రేఖాక్క కార్యక్రమంలో భాగంగా బుధవారం దోడందా, గట్టెపల్లి, చిలటిగూడ, లాల్‌టెకిడి గ్రామాల్లో పర్యటించారు. ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. మారుముల గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, ఇంటింటికీ తాగునీరు వసతి కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, ఏఎంసీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, మహ్మద్ అంజద్, సర్పంచ్‌లు కుమ్ర మోహన్‌రావ్, తుమ్రం నాగోరావ్ పాల్గొన్నారు.